# చందా

"హల్లో...హలో...కామేశ్వరరావుగా రా? నేనే చలపతిని... మీ విరాళమెంత?"

'దేనికండీ విరాళం?'
"అదే మన హరనాథరావుగారికి..."
"అవునవును మర్చేపోయాను. ఆయన రిటైరవుతున్నారు కదూ... సన్మానమెప్పుడట!"
'ఏదీ' శ్రావణ మాసంలో పెట్టుకుందామనుకుంటున్నాం. ఈలోగా డబ్బు సమకూరాలి కదా.'
'అవునవును'
"ఇంతకు మీ విరాళమెంతో చెప్పలేదు"
"ఐదు వందలు...?"
"హవ్వ హవ్వ... ఇంతగొప్ప ప్రయోజనం కోసం మీలాంటి పెద్ద మనిషి అంతేనా ఇవ్వడం?"
"తిట్టకండి బాబూ... ఎంతివ్వాలో మీరే చెప్పండి"
"మరో సున్నా చేర్చుకోండి"
"ఐదు వేలే... కాస్త దయుంచండి సార్"
"అదేంమాట. మీ పరపతి ఏమిటి! ఆయన పరపతి ఏమిటి! అంతకు తక్కువ మీరిస్తే ప్రజలే మ మ కుంటారూ"
'సరే,సరే'.

*** ***

"నమస్కారమండి. నేను చలపతిని. సుదర్శనంగారేనా మాట్లాడ్తూంట?"
"ఆ ఆ ఏమిటి విశేషాలు చెప్పండి"
"అదే హరనాథరావుగారి గురించి"
"క్షేమమే కదా..."
"ఆయనకేమండీ! దైవాంశ సంభూతుడు. క్షేమం గురించి కాదుగానీ.. ఆయన రిటైరవుతున్నారు కదా..."
"ఎవరు? హరనాథరావుగారా?రిటైరవుతున్నారా?"
"తెలదా మీకు. అంత పెద్ద వార్త మీకు తెలీకపోవడమేమిటండీ..."
"సరే ఇప్పుడు తెలిసింది కదా చెప్పండి."
"అందరం చందాలు వేసుకుందామనుకున్నాం..."
"సన్మానానికా!"
"అదీ, ఇంకా కొన్ని పన్లు. మీ వాటా ఏడు వేలు. కాదనకండి"
"పేపర్లో ఫోటో గ్రటా ఉంటాయా?"
"ఓయస్. సన్మానసభలో మీరు పూలమాల వేస్తున్నట్టు టి.విలో కనిపించకపోతే అప్పుడడగండి"
"వెరిగుడ్. వెరిగుడ్.. చెక్ పంపిస్తాను"

*** ***

"లలితమ్మగారా...ఈ మధ్య మీ దర్శనాలే కరువయ్యాయి. ఓసారి ఫోన్ అయినా చేయొచ్చుగదా.... నేనేనండీ. చలపతిని."
"ఆ ఆ...మీరా! కులాసాయేనా"
"ఏదో మీ దయ..."
"చెప్పండి. విశేషాలేమిటి?"
"హరనాథరావుగారు రిటైర్‌వుతున్నారు. తెలుసుకదా..."
"తెలీకేం? సన్మానం ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయి కదా..."
"దాని గురించే ఫోన్ చేశాను.. ఓ 8 వేలు పారేయండి..."
"నా వాటా బాగా పెద్దగానే ఉన్నట్టుందే."
"తప్పదు మరి.. మీ హోదా అలాంటిది. సంఘ సేవకే అంకితమైపోయిన మీరు దీనికి వెనకాడుతున్నారా? ఇలాంటప్పుడు మీలాంటి వారు ముందుకు రావాలండి"
"అవుననుకోండి... సరే... వేసుకోండి 8 వేలు"

*** ***

"ఏమయ్యా సుబ్బారావు... ఎలావుంది ఉద్యోగం"
'చలపతిగారా?
ఫర్లేదండీ...'
"ఊ... మీ హరనాథరావుగారు రిటైరవుతున్నారు. తెలుసుకదా!"
"తెలుసండి. పేపర్లో చూశాను"
"మరి ఏం చెయ్యదలుచుకున్నావ్?"
"నేనేం చెయ్యాలండీ"
"సన్మానం చెయ్యాలని తోచలేదా నీకు"
"మీరెలాగో చేస్తున్నారు కదా సార్. నావంతు సత్కారం నేనూ చేస్తాను"
"అదే... నా వంతు అంటే ఏమిటీ అని అడుగుతు





# మృణాళిని

న్నా''

''ఏముంది? గులాబీ మాలవేసి దుశ్శాలువ కప్పుతా...''

''ఆ హవ్వ...హవ్వ... ఎంత పీనాసివయ్యా? నీకు ఈ ఉద్యోగం ఆయన ఇప్పించకపోతే వీధుల్లో అడుక్కుతినే వాడివా కాదా?''

''అడుక్కు తినక పోయినా, కొంచెం ఇబ్బంది పడేవాడినే అనుకోండి''

''మరి ఈ రోజు నీ కడుపు నిండుతుందంటే దానికి కారణం హరనాథరావుగారు అవునా కాదా... కనక ఓ రెండు వేలిచ్చుకో...''

''రెండు వేలే!''

''హుష్. ఏమిటీ అరుపులు. మీ ఆఫీసు ఫోన్ బద్దలవుతుంది జాగ్రత్త. మరో వారం లోగా రెండు వేలు పట్టుకొచ్చి, నీ స్వామి భక్తిని నిరూపించుకో.. ఇంకేం మాట్లాడకు. నేను వినను''.

*** ***

''హమ్మయ్య ఇవాల్టికి 22 వే సంపాదించాం...'' చలపతి ఫోన్ పెడుతూ అన్నాడు.

''ఇంతకూ హరనాథరావుగారంటే ఆ ఎమ్మెల్యేనేనా ?'' భార్య అడిగింది.

''ఆ ...అతనే...''

''అతను రిటైర్ కావడమేమిటి?''

''క్రియాశీల రాజకీయాల నుంచి విశ్రమిస్తున్నాడని పత్రికల వారంటారు. మనం సింపుల్ గా రిటైర్ అంటాం.''

''అయితే ఈ డబ్బులు దేనికి?''

''దేనికేమిటి? మన సుందరావధాని లేడూ. ఆయన హరనాథరావుగారి జీవిత చరిత్ర రాశాడు. అది ముద్రించాలంటే డబ్బులు కావద్దూ?''

''అబ్బో. నిజమే...ఎంత ఉంటుందండీ ముద్రణ ?''

ఓ లక్షయినా అవుతుంది. 600 పైచిలుకు పేజీలు మరి...ఆయన తన థియేటర్ ఒకటి అమ్ముకుంటే తప్ప ముద్రణ పూర్తికాదన్నమాట. ఓ నాలుగే కదా థియేటర్లు కట్టాడు. అవి అమ్ముకుంటే పరువు నష్టం కాదు, అయినా... ఆయనకేం... మహారాజు! ప్రజలు మన చేతిలో ఉండగా ఖర్చుకు భయపడతామా!''

○

# ప్రతిభా స్వల్పానందం

భారతదేశంలో మొట్టమొదటి నోబుల్ బహుమతి గ్రహీత రవీంద్రనాథ్ ఠాగూర్



# జ్ఞానానందం

1. ప్రతి నిముషానికి ప్రపంచ జనాభాలో 154 మంది చేరుతున్నారు. ఇందులో భారతీయులు ఎంతమంది జీవిస్తున్నారు?
2. సంగీత నాటక అకాడమీ చైర్మన్ ఎవరు?
3. జనవరి 11, 1990న అవతరించిన వై.బి.చవాన్ ఓపెన్ యూనివర్సిటీ భారతదేశంలో ఎక్కడుంది?
4. 'ఆర్నిథాలజీ' అంటే?
5. 'ది సాంగ్ ఆఫ్ ఇండియా' గ్రంథ రచయిత?
6. మొదటి వరల్డ్ కప్ (క్రికెట్)లో మొట్టమొదటిసారిగా బ్యాటింగ్ చేసిందెవరు?
7. భారతదేశంలోని డోగ్రీ భాష ఏ రాష్ట్రాల్లో వాడుకలో ఉంది?
8. 'నేషనల్ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్' ను ఏ సంవత్సరంలో స్థాపించారు?
9. 'ఆక్స్ — బౌ సరస్సులు ఎలా ఏర్పడతాయి?
10. ఈ క్రింది ఫోటోలోని వ్యక్తిని గుర్తుపట్టండి?



జవాబులు:

1. 26.
2. గిరీష్‌కర్నాడ్.
3. నాసిక్ (మహారాష్ట్ర).
4. పక్షులగురించి తెలిపే శాస్త్రం.
5. శ్రీమతి సరోజినీనాయుడు.
6. జేమ్స్ జేమ్సన్.
7. జమ్మూకాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్.
8. 1960 సం.లో.
9. ప్రవహించే నదులు, వంపులు దగ్గరనది నుండి విడిపోవడంవల్ల ఏర్పడతాయి.
10. 1990 సోకర్ ఫైనల్ లో పాల్గొనబోతున్న పశ్చిమ జర్మనీ జట్టు మేనేజర్ ఫ్రాంజ్ బెకన్‌బార్.

—విద్యాదీప్తి